ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
అసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కీ పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం
సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్, రీజనల్ మేనేజర్, సెల్: 6304220819
జె.మోహన్, జనరల్ మేనేజర్, సెల్: 7093410700
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:270 ఆదివారం ,23-11-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

# లోక కళ్యాణం కోసమే

## సత్యసాయి పని చేశారు : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

- సత్యసాయి సిద్ధాంతానికి అంబాసిడర్లుగా బాబా భక్తులు మారాలి : సీఎం చంద్రబాబు
- మహాసమాధి దర్శనం అనంతరం బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రాష్ట్రపతి, సీఎం, మంత్రి లోకేష్






2లో




**పుట్టపర్తి నుండి లక్ష్యం ప్రతినిధి, నవంబర్ 22 :** సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారని, లోక కళ్యాణం కోసం బాబా పని చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని తెలిపారు. పుట్టపర్తిలో జరుగుతోన్న సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు ఆమె హాజరయ్యారు. అంతకు ముందు పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం సత్యసాయి బాబా మహాసమాధిని దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ....'సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహాద్భాగ్యం. మానవ సేవే మాధవ సేవ అని బాబా భావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయి బాబా అగ్రభాగాన ఉన్నారు. చాలామంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. 1969 నుంచే మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాలి' అని ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు.

### సత్యసాయి సూత్రాలు పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది : సీఎం చంద్రబాబు

లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేవి సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలని పేర్కొన్నారు. సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచమంతా శాంతిగా ఉంటుందన్నారు. 'ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్లుగా సత్యసాయి బాబా భక్తులునిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందిస్తున్నారు...ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. నేడు సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏవైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను సైతం ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు.

## రాజధాని రైతుల సమస్యలు

# ఆరు నెలల్లో పరిష్కరిస్తాం

-పురపాలక శాఖ మంత్రి నారాయణ హామీ
- స్వార్థం కోసం కొందరు చెప్పే మాటలు నమ్మవద్దు
-రైతుల త్యాగాలు, పోరాటాలను మా ప్రభుత్వం మరచిపోలేదు
-98 శాతం మంది రైతులకు ప్లాట్ల కేటాయింపు పూర్తయ్యింది
- గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు ఉండటం వల్లే లంక భూములు తీసుకోవడం లేదు
- త్వరలో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తాం
........రైతుల సమస్యల పరిష్కార కమిటీ రెండో సమావేశంలో కీలక అంశాలపై చర్చ....



2లో

**అమరావతి, నవంబర్ 22 (లక్ష్యం ప్రతినిధి) :** రాజధాని రైతుల సమస్యలన్నీ ఆరునెలల్లోగా పరిష్కరిస్తామని త్రీమెన్ కమిటీ హామీ ఇచ్చింది. స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలు ఎవరూ నమ్మవద్దని కమిటీ సభ్యులు సూచించారు..ప్రతి రెండు వారాలకోసారి సమావేశమై రైతుల సమస్యలను పరిష్కరించేలా ముందుకెళ్తామని కమిటీ తెలిపింది...రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించిన కమిటీ రెండో సమావేశం అమరావతిలోని మున్సిపల్ శాఖ ప్రధాన కార్యాలయంలో జరిగింది...ఈనెల 10వ తేదీన జరిగిన మొదటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు పురోగతితో పాటు మరికొన్ని సమస్యలపై కమిటీలో కూలంకుశంగా చర్చించారు...వీలైనంతవరకూ సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించడంపై ఎక్కువగా దృష్టి సారించారు కమిటీ సభ్యులు...ఈ సమావేశానికి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ,తాడికొండ ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తో పాటు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు,అదనపు కమిషనర్ భార్గవ్ తేజ,ఇతర అధికారులు,కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు...సమావేశం ముగిసిన తర్వాత కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడారు.రెండు వారాలకోసారి సమావేశమై సమస్యలు పరిష్కరిస్తాం...కేంద్ర మంత్రి పెమ్మసాని.గత ప్రభుత్వ విధానాలతో రైతులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేసారని గుర్తు చేసారు కేంద్రమంత్రి పెమ్మసాని..రైతుల పోరాటాలు,త్యాగాలు ఎవరూ మరిచిపోలేదన్నారు...గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కొన్ని ఇబ్బందులు వచ్చాయని...వాటిని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామన్నారు..రైతుల ప్లాట్లకు సంబంధించి ఇంకా కేవలం 700 ఎకరాలకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయన్నారు..ఇప్పటికే 98 శాతం ప్లాట్ల కేటాయింపు పూర్తయిపోయిందన్నారు.జరీబు,మెట్ట భూములకు సంబంధించి క్షేత్ర స్థాయిలో వెరిఫై చేసిన తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు..ఇక గ్రామకంతాల విషయంలో సీఆర్డీఏ నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని....గ్రామ కంతాలకు సంబంధించి 370 మంది రైతులకు ఇబ్బంది ఉందన్నారు...మరోవైపు లంక అసైన్డ్ భూములకు సంబంధించి ప్రస్తుతం నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు పెండింగ్ లో ఉందన్న మంత్రి....ఫిబ్రవరిలో తీర్పు వచ్చే అవకాశం ఉందన్నారు...అయితే లంక భూముల్లో ఎలాంటి అభివృద్ధి చేయడానికి వీలులేదని...అయినప్పటికీ రైతులకు న్యాయం చేసే ఉద్దేశంతో ఉన్నామన్నారు.

## కాకినాడ, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రుల్లో

# వైద్యంలో నిర్లక్ష్యంపై

## సీఎం చంద్రబాబు ఆగ్రహం

- విధుల్లో నిర్లక్ష్యం చూపిన వైద్యులు, సిబ్బందిపై చర్యలకు ఆదేశం

**అమరావతి, నవంబర్ 22 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రెండు వరుస సంఘటనలు చోటుచేసుకోవడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో జరిగిన ఘటనలో, తాళ్లరేవు మండలం గడిమొగ గ్రామానికి చెందిన 8 నెలల గర్భిణి మల్లేశ్వరి ప్రాణాలు కోల్పోయారు. మల్లేశ్వరికి పాంటాప్రోజోల్ అలెర్జీ ఉందని, హైపర్ టెన్షన్, డయాబెటిస్ కూడా ఉన్నాయని కేస్ షీట్లోనే నమోదు చేసినప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా నవంబర్ 20న మధ్యాహ్నం పీజీ విద్యార్థిని పాంటాప్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీనివల్ల పేషెంట్‌కు వెంటనే ఫిట్స్, అనంతరం కార్డియాక్ అరెస్ట్ తో రాత్రి 10 గంటల సమయంలో ఆమె మరణించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ పర్యవేక్షణా లోపం కూడా కారణమని తేలింది. అలాగే, రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో 55 ఏళ్ల రోగికి అక్టోబర్ 2025 తేదీకి గడువు ముగిసిన మందులు నవంబర్ 8న అక్కడ ఆస్పత్రి వర్గాలు ఇవ్వడంతో... వాటిని వాడిన రోగి మరింత అనారోగ్యం పాలయ్యారు. ఈ రెండు సంఘటనలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి సంబంధిత వైద్య సిబ్బందిపై పూర్తి స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. కాకినాడ జీజీహెచ్‌లో మృతి చెందిన గర్భిణీ కుటుంబానికి సాయం అందించాలని సీఎం అధికారులకు సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు.



2లో

## విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే మా సంకల్పం



శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, పట్టా స్వీకరించనున్న శిక్షణర్థులు"

## రాజధాని మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్ ను పరిశీలించిన మంత్రి నారాయణ.

- స్వయంగా మహిళలు చేసిన రాగిజావను తాగిన మంత్రి నారాయ
- రాజధాని మహిళలకు శిక్షణ ఇస్తున్న ప్రభుత్వం
- శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన మంత్రి నారాయణ



2లో

అమరావతి, నవంబర్ 22 (లక్ష్యం ప్రతినిధి) : రాజధాని మహిళలు స్వయంగా తయారుచేసిన వంటకాల స్టాల్ ను మంత్రి నారాయణ పరిశీలించారు. ఆర్గానిక్ మిల్లెట్స్ తో తయారుచేసిన స్వీట్స్, హాట్స్, జూసులు, లంచ్ బాక్స్ వంటి అనేక రకాల వంటకాలను పరిశీలించారు. మహిళ చేత తయారు చేసిన మిలిట్స్ రాగిజావను స్వయంగా తాగి దాని టెస్ట్ను మహిళలకు మంత్రి నారాయణ వివరించారు. వంటకాలు బాగున్నాయంటూ కితాబ్ ఇచ్చారు. గృహాలకే పరిమితమైన మహిళలు అలా ఉండిపోకూడదని అమరావతి రాజధాని లోని 29 గ్రామాలలో ఉన్న మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ కార్యక్రమాలను సి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తుంది. మిల్లెట్స్ వంటకాలపై శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తూ వారి వారి ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం కల్పిస్తుంది. అందులో భాగంగా నేడు సి ఆర్ డి ఏ కార్యాలయంలో మహిళలు తయారుచేసిన ప్రత్యేకమైన వంటకాలతో స్టాల్ ప్రదర్శన నిర్వహించారు.

# అరటి మార్కెట్ పై నిరంతరం పర్యవేక్షణ

- రైల్వే వ్యాగన్ల ద్వారా ముంబై, కలకత్తా మార్కెట్లకు తరలించండి
- పత్తి, మొక్కజొన్న రైతుల్ని ఆదుకోవాలని కేంద్రానికి ముఖ్యమంత్రి లేఖ
- ధరల స్థిరీకరణ నిధి ద్వారా మొక్కజొన్న రైతును ఆదుకునేందుకు చర్యలు
- అరటి, పత్తి, మొక్క జొన్న పంటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



2లో

**సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నుండి లక్ష్యం ప్రతినిధి :** రాయలసీమలో పండిన అరటిని ముంబై లాంటి మార్కెట్ లకు తరలించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ముంబై, కలకత్తా లాంటి ప్రాంతాలకు తరలించి అక్కడి మార్కెట్లలో విక్రయించాలని సూచించారు. అరటి ధరలు, పత్తి, మొక్కజొన్న కొనుగోళ్లపై అధికారులతో ముఖ్యమంత్రి టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై ప్రతీ రోజూ వ్యాపారులతో సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహారాష్ట్ర లాంటి ప్రాంతాల్లో ఉన్న మార్కెట్లకు అరటి లోడుతో కూడిన రైల్వే వ్యాగన్లను పంపేందుకు చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రాయలసీమలో 40 వేల హెక్టార్లలో అరటి ఉత్పత్తి అవుతోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. డిసెంబరు మొదటి వారం నుంచి అరటి ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే అప్పటి వరకూ అరటి రైతులు నష్టపోకుండా తక్షణం చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రాయలసీమలో పండిన అరటిని రవాణా చేసేందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటికప్పుడు అరటిని రవాణా చేసేందుకు ఓ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇక పత్తి కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. మొక్క జొన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలిచ్చారు. మొక్క జొన్న మద్దతు ధర కంటే తక్కువ రేటు పలుతున్నందున వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం ఆదేశించారు. ఈసారి 1.42 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. 2.04 లక్షల మెట్రిక్ టన్నుల మొక్క జొన్నను మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని సీఎం సూచించారు. ఏజెన్సీల ద్వారా కొనుగోలు చేయించేందుకు ప్రయోగాత్మకంగా కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. అది సత్ఫలితాలు ఇస్తే మొక్క జొన్న కొనుగోళ్లకు సమస్య ఎదురైనప్పుడు దానిని ఆచరించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

### పత్తి కొనుగోళ్లపై కేంద్రానికి లేఖ

పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రతీ రోజూ తనిఖీ చేయాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైతులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరించాలని సూచించారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేసేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రాగల రెండు మూడు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పత్తి కొనుగోళ్లు వేగవంతం చేయాల్సిందిగా సీఎం అధికారులకు సూచించారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా స్లాట్ బుకింగ్ సమస్యను పరిష్కరించిందని అధికారులు

## రాష్ట్రంలో పలు జిల్లాల్లో

### రెండు రోజుల పాటు భారీ వర్షాలు

**అమరావతి, నవంబర్ 22 (లక్ష్యం ప్రతినిధి) :** ఉపరితల ఆవర్తన ప్రభావంతో దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.

2లో

# లోక కళ్యాణం కోసమే

## సత్యసాయి పని చేశారు : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము








(మొదటిపేజీ తరువాయి )

140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్ లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తుంది' అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అరటి మార్కెట్ పై నిరంతరం పర్యవేక్షణ

(మొదటిపేజీ తరువాయి )

ముఖ్యమంత్రికి వివరించారు. సమీపంలోని జిన్నింగ్ మిల్లులకే పత్తిని రవాణా చేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తేమ శాతం లాంటి సీసీఐ నిబంధనల కారణంగా పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని సీఎం వారికి సూచించారు.

# రాజధాని మహిళలు ఏర్పాటు

## చేసిన స్టాల్ ను పరిశీలించిన మంత్రి నారాయణ.




(మొదటిపేజీ తరువాయి )

ఉండవల్లి రూరల్ మరియు అర్బన్, మందడం, అనంతవరం, ఎర్రబాలెం ఈ ఐదు గ్రామాల్లో సుమారు 250 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షలకు సంబంధించిన మహిళలకు మంత్రి నారాయణ చేత స్టాల్ వద్దే సర్టిఫికెట్లను అధికారులు అందజేయించారు. ఇలా గ్రామాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతుంది.



- **సీడ్ యాక్సిస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి నారాయణ**
- రాజధానిని 16 వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేయడంలో కీలకమైన సీడ్ యాక్సిస్ రోడ్డు
- సీడ్ యాక్సిస్ రోడ్డు లో కొండవీటి వాగు,గుంటూరు చానెల్,బకింగ్ హాం కెనాల్స్ పై నిర్మిస్తున్న బ్రిడ్జిలను పరిశీలించిన మంత్రి,
- గతంలో పెనుమాక,ఉండవల్లిలో ల్యాండ్ పూలింగ్ కు కొంత భూమి ఇవ్వకపోవడంతో నిలిచిన రోడ్డు పనులు
- రోడ్డు పనుల పూర్తికి ఆటంకంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించిన మంత్రి
- విజయవాడ నుంచి రాజధానికి కరకట్ట మీదుగా వెళ్లే అవసరం లేకుండా త్వరితగతిన సీడ్ యాక్సిస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు..
- కొండవీటి వాగు ఎత్తిపోతల వద్ద జరుగుతున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించిన మంత్రి
- అమరావతి, లక్ష్యం ప్రతినిధి



## పుట్టపర్తిలో ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ కు స్వాగతం పలికిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికారులు.

# రాజధాని రైతుల సమస్యలు ఆరు నెలల్లో పరిష్కరిస్తాం

(మొదటిపేజీ తరువాయి )

దీంతో పాటు అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ అంశం కేబినెట్ సబ్ కమిటీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

90 రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేసారు..జనవరి నుంచి 25 గ్రామాల్లో రోడ్లు,డ్రైనేజిలు,వీధి దీపాలు వంటి మౌళిక వసతుల కల్పన పనులు ప్రారంభిస్తామని తెలిపారు.రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తాం...నారాయణ,మంత్రి.అమరావతిలో రైతులకు సంబంధించి అన్ని సమస్యలు 6 నెలల్లో పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తెలిపారు.రాజధానిలో ప్రతి రైతుకూ న్యాయం చేస్తామని స్పష్టం చేసారు..రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లకు సంబంధించి రిజిస్ట్రేషన్లు వేగంగా జరుగుతున్నాయన్నారు...మరోవైపు భూములిచ్చిన రైతుల్లో ఇంకా కేవలం 719 మందికి మాత్రమే ప్లాట్లు కేటాయించాల్సి ఉందని తెలిపారు.స్వార్థం కోసం ఒకరిద్దరు చెప్పే మాటలను ఎవరూ నమ్మవద్దని మంత్రి కోరారు.

**రైతుల ప్లాట్లలో హద్దు రాళ్లు వేయాలి....ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్.**

రాజధాని ప్రాంతంలో ఉన్న లే ఔట్ల లో సరిహద్దు రాళ్లు వేయాలని కమిటీకి సూచించినట్లు ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ తెలిపారు.రాజధాని గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న పైప్ లైన్లు పనికి రావని....తాగునీటితో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేసేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామన్నారు...గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు డీపీఆర్ సిద్ధం చేస్తున్నారని డిసెంబర్ నెలాఖరు నుంచి మౌళిక వసతుల పనులు ప్రారంభిస్తామని చెప్పారు.

# రాష్ట్రంలో పలు జిల్లాల్లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

(మొదటిపేజీ తరువాయి )

ఇది పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ సోమవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగాబలపడే అవకాశం ఉందని పేర్కొంది.ఆతదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ నైరుతి బంగాళాఖాతంలో మరింత బలపడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో ఈనెల 28 నుంచి డిసెంబర్ 01 వరకు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల సంస్థ తెలిపింది.ఈ రోజు ప్రకాశం, నెల్లూరు, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందంది. రైతులకు కొన్ని ముఖ్య సూచనలు : విపత్తుల నిర్వహణ సంస్థప్రస్తుతం వరి కోతలు జోరుగా సాగుతున్న నేపథ్యంలో రైతులు వెంటనే కుప్పలు వేసుకోవాలి.పండిన ధాన్యాన్ని వర్షంలో తడవకుండా సురక్షితంగా భద్రపరచుకోవాలి.ధాన్యం తడిసి రంగుమారకుండా ఉండేందుకు పూర్తిగా పట్టాలతో కప్పి ఉంచాలి.తడిసిన గింజలు మొలకెత్తకుండా, నాణ్యత కోల్పోకుండా జాగ్రత్త పడాలి.

# విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే మా సంకల్పం




- కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో 'అగ్రగామి'గా తెలంగాణ
- యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ పై ఫోకస్
- 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్' లో మంత్రి శ్రీధర్ బాబు

(మొదటిపేజీ తరువాయి )

**హైదరాబాద్, నవంబర్ 22 (లక్ష్యం ప్రతినిధి) :**

విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లిలోని జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ - 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్ ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తిలోని శ్రీసత్యసాయి శతజయంతి ఉత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ పాల్గొన్నారు. అంతకముందు సాయి కుల్వంత్ హాలులో సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలి
## : కలెక్టర్ వినోద్ కుమార్





**బాపట్ల నవంబర్ 22(లక్ష్యం న్యూస్)**
బాల్య వివాహాల రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాల్సిన బాధ్యత విద్యార్థినీలందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం స్థానిక బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో శుక్రవారం జరిగింది. "ప్రతి బిడ్డకు-ప్రతి హక్కు" అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమాన్ని కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. విద్యార్థినీల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాల్య వివాహాలు అడ్డుకున్న అంగన్వాడీ కార్యకర్తలకు బహుమతులు అందజేశారు. విద్యార్థినిలు భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలంటే సామాజిక ఎదుగుదల చాలా ముఖ్యమని కలెక్టర్ చెప్పారు. బాగా చదవండి, సమాజంలో పరిస్థితులపై అవగాహన పెంపొందాలన్నారు. బాలల హక్కులు పరిరక్షించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కసరత్తు చేస్తున్నాయన్నారు. దేశ రాజ్యాంగం మనకు స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించిందన్నారు. దేశం ఎదుగుదలలో చారిత్రాత్మకమైన అంశాలు మీ జీవితంలో గుర్తుంచుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి బాల్యవివాహాలు సమస్యాత్మకంగా మారాయన్నారు. వాటిని అరికట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. హక్కులపై అవగాహన లేకపోవడంతోనే సామాజిక ఎదుగుదల కనిపించడం లేదన్నారు. సామాజిక, ఆర్థికాభివృద్ధి వైపు అడుగులు వేయాలని వారికి సూచించారు. కష్టపడి చదవండి, పోటీ ప్రపంచంలో మీ కాళ్ళపై మీరు నిలబడటం ముఖ్యమన్నారు. 18 ఏళ్లు దాటిన తర్వాతనే యువత పెళ్లి చేసుకోవడం చాలా మంచి పరిణామం అన్నారు. అప్పుడే మీ ఆలోచన పరిమాణం పెరుగుతుంది, అభివృద్ధిలోకి రాణించగలరన్నారు. నేను కూడా ప్రభుత్వ వసతి గృహంలోనే ఉంటూ ప్రభుత్వ కళాశాలలోనే చదువుకున్నానని మధుర స్మృతులను మననం చేసుకున్నారు. బాగా చదువుకోవాలని నా తల్లిదండ్రులు నిత్యం చెబుతూ ఉండే వారన్నారు. అలా మంచిగా చదివించే అవకాశం నాకు కల్పించడంతోనే మీ ఎదుట కలెక్టర్ గా నిలిచానన్నారు. తల్లిదండ్రులే మీ జీవితాలకు కూడా స్ఫూర్తి కావాలి, ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ మంచి స్థాయికి ఎదగాలని కోరారు. బాలల హక్కుల సంరక్షణ కోసం మహిళా శిశు సంక్షేమ శాఖ పనిచేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధామాధవి అన్నారు. బాగా చదువుకుంటేనే బాలలు ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో పురుషోత్తం, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి కేంద్రాలు సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు:కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల నవంబర్ 22(లక్ష్యం న్యూస్)**
మినీ అంగన్వాడి కేంద్రాలను సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. అంగన్వాడి కేంద్రాల మిళితంపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. గర్భిణీలు, బాలింతలకు మరిన్ని సేవలు అందించే క్రమంలో మినీ అంగన్వాడి కేంద్రాలను సాధారణ అంగన్వాడి కేంద్రాలుగా మార్పు చేస్తున్నామని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ప్రీస్కూల్ విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలకు సకాలంలో పౌష్టికాహారం అందించడానికి వీలు కలుగుతుందని వివరించారు. ఆ మేరకు జిల్లాలో ఇప్పటి వరకు 16 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వాటిని అప్ గ్రేడ్ చేస్తున్నామన్నారు. జిల్లాస్థాయి కమిటీ సమావేశంలో ఆమోదించినట్లు తెలిపారు. ఆ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపుతున్నామన్నారు. మినీ అంగన్వాడి కార్యకర్తలకు గౌరవ వేతనం రూ.ఏడు వేలు ఇస్తుండగా, మార్పు చేసిన తదుపరి రూ.11,500 లు గౌరవ వేతనంగా అందుకుంటారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి కేంద్రాలను మార్పులు చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి రాధా మాధవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ, డి ఈ ఓ పురుషోత్తం, బాపట్ల ఆర్డీవో పి గ్లోరియా, తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరు క్రీడాకారిణిల ప్రతిభ

**ఒంగోలు టంగుటూరు నవంబర్ 22 (లక్ష్యం న్యూస్)**
టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు క్రీడాకారిణిలు అండర్ 17 అథలెట్స్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావటం అభినందనీయమని పాఠశాల ప్రధాన, వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే జిల్లా స్థాయిలో నిర్వహించే 69వ, అండర్ 17, అథ్లెటిక్స్ పోటీలు ఒంగోలు జవహర్ నవోదయ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ పోటీలలో టంగుటూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ముగ్గురు ప్రథమ స్థానంలోనూ ఒకరు ద్వితీయ స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్లడించారు. జావలిన్ త్రో లో టి. రిషిత ప్రియ, హైజంపులో బి. ప్రవల్లిక, 400 మీటర్ల రిలే పరుగు పందెంలో, కె. నందినీలు ప్రథమ స్థానాలు సాధించగా, అదే 400 మీటర్ల హర్డిల్స్ లో, సి.హెచ్. రక్షణ కీర్తి, ద్వితీయ స్థానం సాధించినట్లు వివరించారు. ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడినట్లుగా తెలిపారు. వీరు ఈ నెల 24నుండి వినుకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తులసి ప్రభ, వ్యాయామ ఉపాధ్యాయురాలు అరుణలు పేర్కొన్నారు. జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి తమ పాఠశాల పేరును జిల్లా వ్యాప్తంగా చాటిన విద్యార్థి క్రీడాకారిణిలను ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.



విజేత విద్యార్థినిలను అభినందిస్తున్న పాఠశాల ప్రధాన, వ్యాయామ, ఉపాధ్యాయులు



# భూ సమస్యలను నిశితంగా పరిశీలించి పరిష్కరించాలి: కలెక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల నవంబర్ 22(లక్ష్యం న్యూస్)**
భూ సమస్యలను రెవిన్యూ అధికారులు నిశితంగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలపై సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులతో శనివారం ఆయన స్థానిక కలెక్టరేట్ లో సమావేశం అయ్యారు.భూ సమస్యలపై నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ చెప్పారు. నిషేధిత భూములపై ఫిర్యాదులు వస్తే ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవిన్యూకి సంబంధించిన పూర్తి వివరాలు, దస్త్రాలు భద్రంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. రెవెన్యూ అంశాలపై ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల, చీరాల, రేపల్లె ఆర్ డి ఓ లు పి గ్లోరియా, చంద్రశేఖర్, రామలక్ష్మి, మండల తహసిల్దార్లు, తదితరులు, పాల్గొన్నారు.

# అక్రమణలు తొలగించిన త్రీ టౌన్ సిఐ సాంబశివరావుకు ప్రశంసలు
# (లక్ష్యం, వార్తకు స్పందన)

**తెనాలి నవంబర్ 22 (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో )**
కర్తవ్య నిర్వహణలో నిబద్ధతగా పనిచేస్తున్న తెనాలి 3వ పట్టణ సిఐ ఎస్. సాంబశివరావు కు చెంచుపేట వాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఐపీఎస్ అధికారి దివంగత చదలవాడ ఉమేష్ చంద్ర విగ్రహం నుండి ఎమ్మెల్యే బజార్లో చోటు చేసుకున్న ఆక్రమణల పై లక్ష్యం, దినపత్రికలో "సిఐ గారు ఒకసారి ఈ ఆక్రమణలు చూడండి సార్...!"శీర్షికన శుక్రవారం వార్త ప్రచురితమైంది. వార్త చూసిన గంటల వ్యవధిలోనే సమస్య తీవ్రతను గుర్తించి,చర్యలు చేపట్టి, ఆక్రమణలు తొలగించారు. అప్పటివరకు ఆక్రమణలతో ఇరుకు ఇరుకుగా ఉన్న ఈ రోడ్డు విశాలంగా మారి, ప్రశాంత వాతావరణం సంతరించుకుంది. ఎప్పటినుండో జఠిలంగా ఉన్న ఈ సమస్యను పరిష్కరించిన సి.ఐ.సాంబశివరావు ను, విద్యార్థిని విద్యార్థులతో పాటు ఆ ప్రాంతవాసులు ప్రశంసించారు.






# బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో బడుగులకు న్యాయం చేయండి




గుంటూరు నవంబర్ 22 (లక్ష్యం న్యూస్) ఎస్సీ ,ఎస్టీ ,బడుగు, బలహీన వర్గాలు, మహిళలకు ,ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రుణ సదుపాయం కల్పించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, ఎమ్మెల్యే గళ్ళ మాధవి పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరిగిన ఎస్బిఐ ఎస్సీ ,ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి మేడికొండ సునీల్ అధ్యక్షతన వర్క్ షాప్ జరిగింది .వర్క్ షాపును వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా నక్క ఆనందబాబు, గళ్ళ మాధవి మాట్లాడారు .ఎస్సీ ఎస్టీ ఉద్యోగులంతా ,తోటి ఎస్సీ ఎస్టీలకు ,మహిళలకు ఈతౌదికంగా రుణ సౌకర్యం కల్పించి, వారి ఆర్థిక ఉపాధి అభ్యున్నతికి సహకరించాలన్నారు. నిబంధనల పేరుతో వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచించారు .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన రిజర్వేషన్లతో ఉద్యోగం పొందిన ఉద్యోగులు, తోటి ఎస్సీ ఎస్టీల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. నిలువ నీడలోని ఆయా వర్గాలకు బ్యాంకు పరంగా, ఇతరత్రా చేయూతని అందించాలని ఆనందబాబు, మాధవి కోరారు. అలాగే విద్యార్థినులకు, మహిళలకు సత్వరమే రుణ సదుపాయం కల్పించేందుకుబ్యాంకు ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహించాలని కోరారు .ఈ సందర్భంగా బ్యాంకు ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రోచర్ను విడుదల చేశారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు సతీష్ ,సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నందిగామలో టెర్రస్ గార్డెన్స్ పరిశీలించిన
## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ నవంబర్ 22 లక్ష్యం న్యూస్
నందిగామ పట్టణం 15వ మరియు 16వ వార్డులలో శనివారం నాడు ఏర్పాటు చేసిన టెర్రస్ గార్డెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటింటా పాక్షికంగా ఏర్పాటు చేసిన టెర్రస్ గార్డెన్స్‌ను పరిశీలిస్తూ,పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు ఈ విధమైన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.టెర్రస్ గార్డెన్స్ ద్వారా ఆరోగ్యకరమైన కూరగాయలు సాగు చేయడంతో పాటు వాతావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రజలు తమ ఇళ్ల పైభాగాల్లో చిన్న తోటలను ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. స్వచ్ఛభారత్ కింద టెర్రస్ గార్డెన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 15వ వార్డు షేక్ షకీరా అవార్డు పొందినందుకుగాను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యేకంగా ఆమెను అభినందించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మండవ కృష్ణకుమారి, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు స్థానికులు పాల్గొని ఎమ్మెల్యే సూచనలను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని వార్డుల్లో కూడా ఇలాంటి పచ్చదనం కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు





# పదివేల రూపాయల ఆర్థిక సాయం జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల ఇంచార్జ్ నవంబర్ 22 ( లక్ష్యం న్యూస్ )
మాచర్ల పట్టణంలోని నెహ్రూ నగర్ లోని 4 వార్డు నివసిస్తున్న బొమ్మపల్ల లక్ష్మి భర్త రంగయ్య 48 సంవత్సరాలు అనారోగ్యంతో కారణంగా ఆమె స్వర్గీయుల యారు ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి తక్షణమే మట్టి ఖర్చులు నిమిత్తం వారి కుమారుడు బాజీ కి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చంటి. పులుసు రఘునాథరెడ్డి. నాగిరెడ్డి. గట్ల కోటిరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపాడు లో రీ సర్వే పనులు తనిఖీ



మాచర్ల: నవంబర్ 22 లక్ష్యం న్యూస్ :వెల్దుర్తి మండలంలోని గుండ్లపాడు గ్రామంలో భూముల రీ సర్వే పనులను గురజాల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే వి. శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న సర్వే పనుల తీరు, నమోదు వివరాలను ఆయన తనిఖీ చేశారు. భూముల రీసర్వేలో భాగంగా సరిహద్దుల గుర్తింపు, రికార్డుల నమోదును పరిశీలించి, వాటి పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంగా రైతులతో, గ్రామస్థులతో మాట్లాడి వారి అభిప్రాయాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ కె. రాజశేఖర్ నాయక్, ఇన్చార్జి మండల సర్వేయర్ కె. నరేష్ నాయక్, గ్రామ సర్వేయర్లు కె. అమరలింగారెడ్డి, కె. అశోక్ నాయక్, వీఆర్ఓ కె. రాజుతో పాటు రైతులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే ఆదేశించారు.

## లేబర్ కోడ్ అమలుకు వ్యతిరేకంగా

# జీవో కాపీలను తగలబెట్టిన మున్సిపల్ కార్మికులు



నందిగామ సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కె. గోపాల్ మాట్లాడుతూ మన సార్వత్రిక సమ్మెలను నిరసన ఆందోళనలను ఖాతరు చేయలేదు. కార్మిక చట్టాలకు వలస పాలన వాసనలు ఉన్నాయని వాటిని ఆధునికరించి అమలు చేసేందుకే నాలుగు లేబర్ కోడ్లు తెస్తున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నదంతా అబద్ధం.వలస పాలనకు మించి బానిసత్వాన్ని కార్మికవర్గం మీద రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చొప్పించారు. అందులో మచ్చుకు ఒక ఉదాహరణ అందరి దృష్టికి తెస్తున్నాం.ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా,లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి.ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారు.అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యజమానులు తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు.ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు. యాజమాన్యాలకు ఆయుధం ఇస్తున్నారు.ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు అనుకూలంగా అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్ యూనియన్ అధ్యక్షుడు దసవరపు సైదా, సలికేటి నరేష్,నాగరాజు,సతీష్, భూషి,రాజరత్నం,మమత, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## డాడీస్ రోడ్ క్యూ ఆర్ స్టిక్కర్ ను

# ప్రారంభించిన ఏసిపి తిలక్




**నందిగామ నవంబర్ 22 లక్ష్యం న్యూస్**

ఏసీపి కార్యాలయంలో ఏసిపి తిలక్ చేతుల మీదుగా డాడీస్ రోడ్డు స్టిక్కర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏసిపి తిలక్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ రోడ్ స్టిక్కర్ రక్షణ కవచంలా పనిచేస్తుందనిబి తెలిపారు.వాహనాలకు "డాడీస్ రోడ్ ఆప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల ఎనిమిది రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు.ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక, లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.నందిగామ నియోజకవర్గం డిస్ట్రిబ్యూటర్ నాగుల్ మీరాకు ఏసీపీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ మరియు ఉమ్మడి రాష్ట్ర బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ రాజా లింగం, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# శ్రీనాగదేవత అయ్యప్ప ఆలయంలో ఆయుష్ వైద్య శిబిరం

## - భక్తులకు శీతాకాలం, శబరియాత్ర జాగ్రత్తలపై అవగాహన

**మాచర్ల , నవంబర్ 22 లక్ష్యం న్యూస్ :**

రాజుపాలెం మండలం కొండమోడు గ్రామంలోని శ్రీ నాగదేవత అయ్యప్ప స్వామి ఆలయం నందు పడిపూజను పురస్కరించుకుని ఆయుష్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా



డాక్టర్ శ్రీనివాస్ భక్తులకు ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, వాటిని పాటించడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను తెలిపారు. ముఖ్యంగా శీతాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అలాగే శబరిమల యాత్రలో భక్తులు నీటిలో మునిగినప్పుడు పాటించాల్సిన నియమాలను తెలియజేశారు. ప్రయాణంలో వేడి ఆహారాన్ని తీసుకోవడం, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలు ఆరోగ్యాన్ని కాపాడుతాయని సూచించారు.అనంతరం, అక్కడికి వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి, దీర్ఘకాలిక, తరుణ వ్యాధులకు మరియు వ్యాధి నిరోధక శక్తిని పెంచుకోవడానికి ఉద్దేశించిన ఆయుష్ మందులను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్తలు ఎలమంద రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బుర్రి రాంబాబు, వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, కాశి నరసింహ పర్యవేక్షించారు. వారి ఆధ్వర్యంలోనే భక్తులకు ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన

# లేప్రోసి విభాగం అధికారులు







**యడ్లపాడు నవంబర్ 22 లక్ష్యం న్యూస్**

లేప్రోసి విభాగం స్టేట్ టీమ్ నుంచి సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జె. ఉషారాణి, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. జయరామ కృష్ణ యడ్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నవంబరు 17 నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న ఎల్ సి డి సి కార్యక్రమం (లేప్రోసి వ్యాధి అనుమానితుల సర్వే) అమలుపై వారు వివరాలు సేకరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పి.భరద్వాజ, డాక్టర్ ఎం. ప్రభాకరరావు నుండి సర్వే పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి యాక్షన్ ప్లాన్ ప్రకారం కారుచోల, యడ్లపాడు%-%1 ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఇంటింటి సర్వే నిర్వహణ విధానాన్ని పరిశీలించి ఆరోగ్య సిబ్బందికి సూచనలు అందించారు.గ్రామ ప్రజలకు లేప్రోసి సర్వే అవసరాన్ని వివరించి, సర్వే ద్వారా గుర్తించిన అనుమానితులను ప్రతిరోజూ పీహెచ్ సి వద్ద పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అనంతరం ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో పల్నాడు జిల్లా వైద్యఆరోగ్య శాఖ లేప్రోసి విభాగానికి చెందిన డి పి ఎం ఓ లు బి.ప్రభాకరరెడ్డి, జె.వి రమణారావు, వైద్యాధికారి డాక్టర్ పి.భరద్వాజ ఇతర అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు చేరువలో బ్యాంకుల సేవలు - ఎమ్మెల్యే యం.యం.కొండయ్య




**చీరాల నవంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు బెస్త పాలెం శాఖను ప్రారంభించడం జరుగుతుందని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అభిప్రాయపడ్డారు. శనివారం చీరాల బెస్తపాలెంలో ది గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ శాఖను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగ సేవలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అన్ని బ్యాంకులు ముందుకు రావడం ఆహ్వానించదగిన పరిణామం అన్నారు. నూతనంగా ప్రారంభిస్తున్న ఈ బ్రాంచ్ కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రజల మన్ననలను చూడగోరాలని అభిలాషించారు. ఈ కార్యక్రమములో నరసరావుపేట ఎమ్మెల్యే అరవింద్ బాబు, ఏపీ టూరిజం చైర్మన్ నూకసాని బాలాజీ, బ్యాంకు చైర్మన్ బి శ్రీనివాస్ యాదవ్, వైస్ చైర్మన్ బసివి రెడ్డి, ఒంగోలు బుడ చైర్మన్ షేక్ రియాజ్, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ అనిల్ కుమార్, స్థానిక కౌన్సిలర్ మామిడాల రాములు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాంకు శాఖ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యేలు ఎంఎం కొండయ్య, అరవింద బాబు, బ్యాంకు అధికారులు, సిబ్బంది

# వైభవంగా యువజన ఉత్సవాలు ప్రారంభం



**గుంటూరు నవంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు .శనివారం పశ్చిమ లోని బండ్లమూడి హనుమాయమ్మ కళాశాలలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ఉత్సాహభరితంగా ఆరంభమయ్యాయి. స్టెప్ యువజన సంక్షేమ శాఖ సీఈవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాధవి హాజరయ్యారు. అలాగే జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దుర్గాబాయి,కళాశాల ప్రిన్సిపల్ కౌసల్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి నజీం బేగం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతకు క్రీడ ,సాంస్కృతిక, కళ పోటీలు నిర్వహించారు. పోటీలను ఎమ్మెల్యే మాధవి ఆరంభించారు. జానపద, పౌరాణిక నాటికలను , నృత్యాలను వీక్షించారు. పెయింటింగ్ తదితర కళాత్మక పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాధవి మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిలో యువత చురుకైన పాత్రను పోషించాలన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ స్ఫూర్తితో రాష్ట్రానికి ఇదోదిక పెట్టుబడులు వచ్చాయన్నారు. దాంతోపాటు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు .ఆధునిక సాంకేతిక ,పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మాధవి పిలుపునిచ్చారు. యువతలో ఉన్న సృజనాత్మక శక్తియుక్తులను,ప్రతిభ పాటవాలను, నైపుణ్యాలను వెలికి తీసేందుకు యువజన ఉత్సవాలు ప్రేరణగా నిలుస్తాయని మాధవి వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన యువతను ఆమె అభినందించారు.

# గోశాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు

## - పురుషోత్తపట్నం అడ్డరోడ్ లో అన్న క్యాంటీన్ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**చిలకలూరిపేట నవంబర్ 22 లక్ష్యంన్యూస్**

పట్టణంలోని గుండయ్య తోట లో ఉన్న గోశాలను శనివారం మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఆవులకి



ఆహారాన్నిఅందించారు.ఆవుల సంరక్షణ, పరిసర పరిశుభ్రత, పోషకాహార నాణ్యత వంటి అంశాలపై సంబంధిత సిబ్బందికి వలునారచనలు,నలహాలుఇచ్చారు.చిలకలూరిపేట పట్టణంలోని పురుషోత్తపట్నం అడ్డరోడ్ సెంటర్లో ఉన్న అన్న క్యాంటీన్ను శనివారం ఉదయం మున్సిపల్ కమిషనర్ పి.




శ్రీహరిబాబు పరిశీలించారు. క్యాంటీన్ పరిశుభ్రత, భోజన నాణ్యత, లబ్ధిదారులకు అందించే సేవలపై ఆయన వివరాలు తెలుసుకున్నారు. సిబ్బందితో మాట్లాడి సేవను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు చౌకగా, శుభ్రంగా భోజనం అందించాలని కమిషనర్ తెలిపారు.

# సత్యసాయిబాబా జన్మదిన సందర్భంగా

## కేజీహెచ్ లో పేషెంట్లకు అన్న ప్రసాదాలను పంపిణీ చేసిన పట్టా ఫౌండేషన్



**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 22**

భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి మహోత్సవం వేడుక సంధర్భంగా పట్టా ఫౌండేషన్, చిన్న వాల్తేర్, కే.జీ.హెచ్. లో ఉన్న సుభోజనాలయం లో నిర్వహించిన భగవాన్ శ్రీ శ్రీ శ్రీ సత్యసాయి బాబా వారి వందోవ జయంతోత్సవమునకు కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్.ఐ.వాణి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కేక్ ను కట్ చేసి, ఉచిత అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా పట్టా ఫౌండేషన్, ఆధ్వర్యంలో కె.జి.హెచ్. నందు గల సుభోజనాలయం ద్వారా 700 మంది పషెంట్లు వారి సహాయకులకు ఉచిత అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించినారు. కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్.ఐ.వాణి మాట్లాడుతూ నేను కూడ స్వామి అనుచరులను చిన్నప్పుడు బాల వికాస్ తరగతులు వెళ్ళేవారము, స్వామి నుండి చాలా విషయాలు తెలుసుకోవాలి, స్వామి వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని తెలిపారు. పట్టా ఫౌండేషన్, చిన్న వాల్తేర్, ఇటువంటి కార్యక్రమం చేయడం అభినందనీయమని ఫౌండేషన్ సభ్యులు అందరికి స్వామి ఆశీర్వాదములు ఉంటాయని వారిని



అభినందనించారు. స్వామి దివ్య ఆశీస్సులతో పట్టా ఫౌండేషన్ ద్వారా ప్రతీ సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్వామి మార్గం... మానవ సేవయే - మాధవ సేవ, లవ్ ఆల్ - సర్వ్ ఆల్ అనే వాక్కు ను ఆదర్శంగా తీసుకొని పట్టా ఫౌండేషన్ పలు ఆధ్యాత్మిక సేవా కార్యక్రమంలో గత 20 సంవత్సరములుగా పలు జిల్లాల్లో నిర్వహిస్తుందని పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కే.జీ.హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్.ఐ.వాణి తో పాటు కే.జి.హెచ్. ఆర్.యం.ఓ. డా.బి.బంగారయ్య, కె.జి.హెచ్.సిబ్బంది, పట్టా ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకటలక్ష్మి , ఆర్.భారతి భాస్కర్, దొడ్డి రమేష్, జి.దేముడు బాబు, పెంటకోట శ్రీదేవి, శ్రీలక్ష్మి , డి. శ్యామల, అలీ, బిశెట్టి వెంకట్, తాత నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

# మర్రి రాజశేఖర్.



**చిలకలూరిపేటనవంబర్ 22 లక్ష్యంన్యూస్**

:ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్య మోషన్ రాజు కుమారుని వివాహ నిశ్చయ తాంబూలాల వేడుక తాడేపల్లి పట్టణంలోని ఎస్ అర్ కన్వెన్షన్ నందు జరుగుచుండగా ఆ వేడుకకు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు చిట్టి రాజు (ఐపీస్) - తేజ రిషిత (కస్టమ్స్ ఆఫీసర్) లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు

# 8000 వేల మందికి అన్న ప్రసాద వితరణ





**నరసరావుపేట నవంబర్ 22 (లక్ష్యం న్యూస్)::**
నరసరావుపేట పట్టణంలో 8000 వేల మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించరూ స్థానిక కోటబజార్ దగ్గరలోని రంగా వారి వీధిలోని శ్రీ సత్య సాయి బాబా భజన మండలి వారిచే నరసరావుపేట బస్ స్టేషన్ సెంటర్, కోట సెంటర్ మహాలక్ష్మి చెట్టు వద్ద, పల్నాడు రోడ్డు కేబిఆర్ హాస్పిటల్ వద్ద శ్రీ సత్య సాయి బాబా వారి శతాబ్ది జన్మదినోత్సవాల సందర్భంగా సుమారుగా 8,000 మందికి అన్న ప్రసాద వితరణ చేయడం జరిగినది. మూడుచోట్ల సత్యసాయి భక్తులు, సేవకులు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ నాగసరపు సుబ్బరాయ గుప్త, వనమా శివ, తాళ్లూరి సత్యనారాయణ, చేగు వెంకటేశ్వరరావు, మేళ్లచెరువు వీరాంజనేయులు, జల్లి శ్రీనివాసరావు అనేకమంది సాయి భక్తులు, సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుప్త మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ, ప్రేమతో జీవించండి, లేనివారికి ఎల్లప్పుడూ సాయం చేయమని శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా తెలిపినారని తెలియజేసినారు.

# కొత్తచేపలమార్కెట్ భవననిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**చిలకలూరిపేటనవంబర్ 22లక్ష్యం న్యూస్**
పట్టణంలోని మార్కెట్ సెంటర్ లో నిర్మాణం అవుతున్న కొత్త ఫిష్ మార్కెట్ భవనాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీపరిశీలించారు. ఫిష్ మార్కెట్ నిర్మాణానికి రూ.1 కోటి 20 లక్షల వ్యయం జరుగుతూ, ఆధునికసౌకర్యాలతో నిలబడనుంది.పూర్వం రోడ్డుపై ఉండే మటన్, చికెన్, ఫిష్ వ్యాపార దుకాణాలు వ్యాపారస్తులకు అనేక ఇబ్బందులు కలిగిస్తుండగా, వాటికి పరిష్కారం గా ఈ ప్రత్యేక ఫిష్ మార్కెట్ నిర్మాణం జరుగుతుంది. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులు పూర్తయ్యాయే, ఫస్ట్ ఫ్లోర్ నిర్మాణం కోసం కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లక్ష్మీ తిరుమల, మున్సిపల్ డీఈ రహీం,ఏఈ ఆన్సర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజలకు సురక్షితమైన, ఇబ్బందులేని వ్యాపారం కోసం ఇది కొత్త అవకాశం సృష్టించినట్లు మున్సిపల్ చైర్మన్ తెలిపారు.ఫిష్ మార్కెట్ పూర్తయిన తర్వాత వ్యాపారస్తులకు మంచి వాణిజ్య వాతావరణం ఏర్పడతుందని, స్థానిక ప్రజలకు నాణ్యమైన చేపల సరఫరా అందుతుందని భావిస్తున్నామని అన్నారు.

# కారంపూడి పల్నాటి ఉత్సవాలలో పాల్గొన్న సినీ నిర్మాత బండ్ల. గణేష్

### -రసవత్తరపోరు కోడిపోరు కార్యక్రమంలో పాల్గొని తిలకించిన బండ్ల. గణేష్





**మాచర్ల ఇంచార్జ్ /కారంపూడి : నవంబర్ 22 ( లక్షల న్యూస్ )**
ఎంతో ఘనచరిత్ర కలిగిన కారంపూడి వీరరాధన ఉత్సవాలలో భాగంగా నాలుగవ రోజు వీరుల దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన కోడిపోరు కార్యక్రమన్ని సినీ నిర్మాత బండ్ల. గణేష్ పాల్గొని కోడిపోరును ఆసక్తిగా తిలకించారు. అనంతరం వీరుల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి. బ్రహ్మానందరెడ్డి ని కార్యక్రమనికి విచ్చేసిన ముఖ్య అతిథులను అయన ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్ ఆయనకు సాదర స్వాగతం పలికి పల్నాటి చరిత్ర, నాడు వారు యుద్ధ సమయంలో వదిన ఆయుధాల గురించి బండ్ల. గణేష్ కు వివరించారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సైకిల్ తొక్కిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం నవంబర్ 22 లక్ష్యం న్యూస్**
ఉద్యోగులతో కలిసి పరిసరాలు పరిశుభ్రం కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని వివిధ శాఖల అధికారులు ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు అదేవిధంగా శబ్ద కాలుష్యం,వాయు కాలుష్యం నివారణలో భాగంగా ప్రతి శనివారం కలెక్టరేట్ కు ఉద్యోగులందరూ నడక లేదా సైకిల్ పై రావాలని పిలుపునిచ్చిన జిల్లా కలెక్టర్ స్వయంగా కలెక్టరేట్ కు సైకిల్ పై వచ్చిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

# బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడుల నోటిపై రద్దు చేయాలి

పెదకాకాని, నవంబర్ 22. లక్ష్యం న్యూస్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లేబర్ కోడులను నోటిఫై చేయడాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం పెదకాకాని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా కార్మికులు సాధించుకున్న 8 గంటల పని దినాలు రాత్రులు మహిళలు పరిశ్రమలలో పనిచేయకూడదు అనే చట్టాలను సవరించి కార్మికులు 12 గంటలు పనిచేయాలని. మహిళలు పురుషులతోపాటు రాత్రులు పరిశ్రమలలో పనిచేయచ్చని కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే లాగా కార్మికులకు పని భారం పెరగడంతో పాటు యాజమాన్యానికి అనుకూలంగా 29 కార్మిక చట్టాలను మార్పుచేసి నాలుగు లేబరకోడులుగా కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిందని తెలిపారు. తక్షణమే ఈ నోటిఫై రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం మీద పని భారం రుద్దేందుకు కార్పొరేట్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసేందుకు నాలుగు లేబర్ కోడ్లలో అనేకమైన కార్మిక వ్యతిరేక మార్పులను చేశారని.ఇప్పటివరకు ఏదైనా కర్మాగారం లేదా కంపెనీ లే-ఆఫ్ చేయాలన్నా, లేదా లాకౌట్ చేయాలన్న 100 మంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. ఇప్పుడు ఈ షరతు 300 మంది కార్మికులు ఉన్న కంపెనీలకు ఫ్యాక్టరీలకు వర్తించే విధంగా మార్చారని అన్నారు. అంటే 300 లోపు కార్మికులు పనిచేసే ఫ్యాక్టరీలు కంపెనీల యాజమాన్యం తమ ఇష్టానుసారం పరిశ్రమలను లే-ఆఫ్ లేదా లాకౌట్లు చేసుకోవచ్చు. ఈ విధంగా మూసివేస్తామని బెదిరిస్తూ కార్మికుల హక్కుల మీద ఉద్యోగ భద్రత మీద జీతభత్యాల మీద వేటు వేసేందుకు యాజమాన్యాలకు ఆయుధం ఇచ్చారని. ఇలాంటి ఆయుధాలు ఈ లేబర్ కోడ్ల ద్వారా కార్పొరేట్లకు చాలానే అందిస్తున్నారు. అందుకే ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్. జైపాల్,వి. ఆవాజ్,కే.ఆనంద్,పి.ఆదిలక్ష్మి, ఎన్.కుమారి,పి,మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ఊరికి ఉపకారిగా మండల సర్వేయర్ యద్దనపూడి ప్రసాద్

## -ఆయనో ప్రభుత్వ ఉద్యోగి... అయినా సేవా కార్యక్రమలు...గ్రామ అభివృద్ధికి సహకారం

**చిలకలూరిపేట నవంబర్ 22 లక్ష్యం న్యూస్**
తాను నివసిస్తున్న ఊరు బాగు కోసం నిరంతరం తపన పడుతుంటారు. రెండు దశాబ్దాలకు పైగా ఉద్యోగ జీవి తంలో గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఊరికి ఉపకారిగా నిలుస్తున్నారు. ఆయనే మండలంలో సర్వేయర్ గా పనిచే స్తున్న యద్దనపూడి ప్రసాద్. ఆయనకు పిల్లలు లేరు. 'ప్రేమామయుని నిలయం' పేరుతో ఓ భవనం నిర్మించి ఎంతో మంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి సేవలందిం చారు. ప్రస్తుతం అక్కడ పిల్లలు ఎవరూ లేకపోవడంతో ఆ భవనాన్ని అంగన్వాడీ కేంద్రానికి అప్పగించారు. తన స్వగ్రామమైన గొట్టిపాడు ప్రధాన కూడలి వద్ద రెవెన్యూ భవనం తన సొంత డబ్బుతోనే నిర్మిం చారు. గ్రామంలో రెండు చోట్ల బస్ షెల్టర్లు, మూడు చేతిపంపులు, శుద్ధ జల కేంద్రం ఏర్పాటుచేశారు. గ్రామంలో పోస్టాఫీసు లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి నూతన భవనాన్ని తన సొంత నిధులతో నిర్మించారు. దానిని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శుక్రవారం ప్రారంభించారు. యద్దనపూడి ప్రసాద్ ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తనకు ఉన్నంతలో అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు.



# డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో కళ్ళద్దాల పంపిణీ కార్యక్రమం

## -170 మంది పేదలకు కళ్ళద్దాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ నవంబర్ 22**
జీవీఎంసీ 32 వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు.కేవీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అల్లిపురం 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు కార్యాలయంలో నిర్వహించిన కళాద్దాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఆయన చేతుల మీద 170 మంది నిరుపేదలందరికీ కలద్దాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గం అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.అలాగే 32 వ వార్డు అభివృద్ధికి కూడా స్థానిక కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నిలబెట్టుకుంటామని చెప్పారు. ఈ క్రమంలోనే దశల వారీగా వార్డులో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ వార్డులో ప్రతి పని త్వరలో పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు వెల్లడించారు.విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సహకారంతో వార్డు అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు పేర్కొన్నారు.చలువ తోటలో కళ్యాణ మండపం నిర్మాణం త్వరలో పూర్తికానుందని వెల్లడించారు. అలాగే 80 ఏళ్ల చరిత్ర ఉన్న ఏడుగుళ్ల ప్రాంత నివాసులకు సొంత ఇల్లు నిర్మించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ విషయంలో ఎమ్మెల్యే సహకరించాలని కోరారు.అలాగే వార్డులో చేపట్టిన ప్రతి అభివృద్ధి పని పూర్తి కావడం జరుగుతుందన్నారు.ప్రజా సంక్షేమ విషయంలో తాను రాజీ పడే ప్రసక్తి లేదని చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే తన లక్ష్యమన్నారు.నవంబర్ 30న తన పుట్టినరోజు సందర్భంగా అల్లిపురం తన కార్యాలయం ప్రాంగణంలో సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.అలాగే నిరుపేదలకు దుప్పట్లు ,చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, జనసేన పార్టీ నాయకులు కందుల కృష్ణ, సిపిఐ బుజ్జి,ఆధిబాబు, గీత, కందుల బద్రీనాథ్ కందుల కేదార్నాథ్, జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు తెలుగు లక్ష్మి, బిజెపి నాయకులు శాలివాహన, రమేష్ పాడి, అప్పారావు,హేమ,భారతి, జ్యోతి, కుమారి తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలి..



**- ఉద్యోగులతో కలిసి పలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్**
**- కలెక్టరేట్లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ..**
**- సైకిల్ పై విధులకు హాజరైన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం: నవంబరు 22, లక్ష్యం న్యూస్**
ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రం చేసి కలెక్టరేట్ సుందరీకరణలో భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఉద్యోగులకు పిలుపునిచ్చారు.శనివారం ఉదయం ఆయన కలెక్టరేట్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పరిసరాల పరిశుభ్రత చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని ఎంపిక చేసిన పలు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి శనివారం ఒక ప్రభుత్వ కార్యాలయాన్ని ఎంపిక చేసుకుని మిగతా శాఖల ఉద్యోగులు సమిష్టిగా ఆ ప్రాంతాన్ని శుభ్రం చేసే విధంగా జిల్లా కలెక్టర్ రూపకల్పన చేసిన నేపథ్యంలో, పలు శాఖల ఉద్యోగులను బ్లాక్ లుగా విభజించి తపాలా, జిల్లా పంచాయతీ, ఆర్డీవో, సీపీఓ, ఆర్టీజీఎస్, ఖజానా శాఖల పరిసరాలను శుభ్రం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, జిల్లాలో ప్రతి నెలలో మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తుండగా, నెలలో ప్రతి శనివారమూ కార్యాలయాల్లో శుభ్రత చేపట్టే విధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా దశలవారీగా శుభ్రం చేస్తూ కలెక్టరేట్ ను సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.సామాజిక బాధ్యతగా వ్యవహరించి ప్రతి శనివారం కార్యాలయ విధులకు సైకిల్ లేదా నడక ద్వారా రావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చిన కలెక్టర్ శనివారం ఉదయం యధావిధిగా సైకిల్ పై వచ్చి కార్యాలయ విధులకు హాజరయ్యారు.కార్యక్రమంలో డిఆర్ఓ కె చంద్రశేఖరరావు, జిల్లా పంచాయతీ అధికారిణి డాక్టర్ జే అరుణ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖల అధికారులు జీ రమేష్, విద్య శాఖ అధికారులు పివిజె రామారావు తదితర శాఖల అధికారులు, సిబ్బంది, నగర మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారులపై లైంగిక దాడులు-నివారణ.

**కృష్ణాజిల్లా , నవంబరు 22, లక్ష్యం న్యూస్**
చిన్నారులపై లైంగిక దాడులు-నివారణ అంశంపై కృష్ణాజిల్లా డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డా.యుగంధర్ ,ఆర్బీఎస్కేఅధికారిణి డా. హిమబిందు ఆధ్వర్యంలో అవగాహన సదస్సును డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసు నందు ఏర్పాటు చేసినారు ఆ అవగాహన కార్యక్రమం లో బందరు పట్టణ, గ్రామీణ పరిధిలోని వుమెన్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు, పోలీస్ డిపార్ట్మెంట్ ఎడ్యుకేషన్ డిపా ర్ట్మెంట్ వారు, ఐసిడిఎస్ సిడిపీఓ, సూపర్ వైజర్ వారు, అంగ న్వాడీ టీచర్స్ మరియు హెల్త్ డిపార్ట్మెంట్ ఎ ఎన్ ఎమ్ మరియు ఆశా వర్కర్ల పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగ ంగా డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెంషన్ చైల్డ్ సైకాలాజిస్టు రత్న కుమా రి మాట్లాడుతూ, చిన్నారులపై ఏ విధంగా లైంగిక దాడులు జరుగుతున్నాయో, వాటిని అరికట్టుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమ సోషల్ వర్కర్ అనంత్ మరియు సైకలాజిస్ట్ సుబ్రమణ్యం, వుమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ లీగల్ కేర్ ప్రొబేషన్ ఆఫీసర్ శైలజా ఇతర ఆర్బీఎస్కేసిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**- తుఫాను నేపథ్యంలో రైతులకు తగు జాగ్రత్తలు సూచించిన టీడీపీ నేతలు**
**- వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 27, 28 తేదీలలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలి : దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి**



మోపిదేవి నవంబర్ 22 లక్ష్యం న్యూస్

మోపిదేవిలో రైతులను కలిసి నూర్పిడి చేసిన, కోతలు కోసిన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిందిగా దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం మోపిదేవి మండలంలోని పలు గ్రామాలలో వరి కోతలు కోసి రహదారులపై ఆరబోసిన దాన్యాన్ని పరిశీలించి.. రైతులకు పలు సూచనలు చేశారు.,ఇంకా వరికోత మొదలు పెట్టని రైతులు అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రైస్ మిల్లర్లు మరియు ప్రభుత్వ అధికారులు రైతుల శ్రమకు నష్టం కలగకుండా అన్ని విధాలా సహకరించాలని టీడీపీ నేతలు ఈ సందర్భంగా కోరారు. రైతులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో,తెలుగుదేశం



పార్టీ నేతలు నడకుదిటి జనార్ధన్ రావు,రావి నాగేశ్వరరావు,బళ్ల ప్రసాద్,పుప్పాల యేసు రైతులు కొలుసు శ్రీనివాసరావు,సుబ్బారావు,వర ప్రసాద్,వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# మంత్రిగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన
## దార్శనికుడు ఎంవీ కృష్ణారావు

-టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావ్
- ఘనంగా ఎంవీ కృష్ణారావు శత జయంతి వేడుకలు
- కృష్ణారావుకు నివాళులు అర్పించిన చిట్టూర్పు నాయకులు

**అవనిగడ్డ: నవంబర్ 22 లక్ష్యం న్యూస్**

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప దార్శనికుడు మండలి వెంకట కృష్ణారావు అని టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు దిరిశం వెంకట్రావ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, దివిసీమ గాంధీ స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అవనిగడ్డ వంతెన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి ఘంటసాల మండలం చిట్టూర్పు నుంచి టీడీపీ గ్రామ అధ్యక్షుడు గుత్తికొండ వరప్రసాద్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రావ్ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి పీవీ నరసింహారావు హోం, రెవిన్యూ లాంటి పెద్ద శాఖలు తీసుకునే అవకాశం ఇచ్చినప్పటికీ, కృష్ణారావు పేదలకు సేవ చేసేందుకు సాంఘిక సంక్షేమ శాఖను ఎంచుకొని నిరుపేద ఎస్సీలకు మేలు చేశారన్నారు. ఎస్సీలకు పక్కా గృహాల నిర్మాణంతో వేలాది నిరుపేదల జీవితాల్లో సంతోషం నింపారన్నారు. ప్రైవేటు వారి చేతుల్లో ఉన్న వసతి గృహాలను ప్రభుత్వ పరిధిలోకి తీసుకువచ్చి నిరుపేద ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వ పరంగా అన్ని వసతులు కల్పించారని తెలిపారు. విద్యా శాఖ మంత్రిగా రెసిడెన్షియల్ పాఠశాలలు, డిగ్రీ కళాశాలలు



ఏర్పాటు చేసి నిరుపేదలకు విస్తృత విద్యా అవకాశాలు కల్పించిన గొప్ప ఉదాత్త నాయకుడు కృష్ణారావు అని తెలిపారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, కూటమి నాయకులు ఘంటసాల రాజమోహనరావు (కన్నయ్య), బచ్చు శ్రీహరి, సిద్ధినేని అశోక్ నాయుడు, బండే రాఘవ, అన్నపరెడ్డి వెంకటస్వామి, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, గుగ్గిలం శ్యాంకుమార్, మండలి రామ్మోహనరావు, విశ్వనాథపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బడే సుబ్బారావు, షేక్ బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, చిట్టూర్పు నుంచి మహేష్, పండు, సతీష్, వంశీ, చిన్ను, బుడ్డి, శేషగిరిరావు, ప్రభు కుమార్, సుధీర్, శ్రీను, మహేశ్వరరావు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

**- కార్మిక నేతలు ధ్వజం**
**- జీఓ కాపీలు దగ్ధం**

**విజయవాడ: నవంబర్ 22 లక్ష్యం న్యూస్**

నాలుగు లేబర్ కోడ్స్ పై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ ను రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా స్థానిక లెనిన్ సెంటర్ లో శనివారం నిరసన వ్యక్తం చేసి, నోటిఫికేషన్ జీఓ కాపీలను దగ్ధం చేశారు. అనంతరం నిరసనకారులనుద్దేశించి ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్ర నాథ్ మాట్లాడుతూ రాజ్యాంగం లో పొందుపరిచిన 24 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ పొందుపరచటం కార్మికవర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమని మండిపడ్డారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం కార్మికుల జీవితాలను బలిదానం చేసే చర్యకు బిజెపి ప్రభుత్వం పూనుకుందని దుయ్యబట్టారు. వైఎస్ ఆర్ టియు రాష్ట్ర అధ్యక్షులు పూనూరి గౌతంరెడ్డి మాట్లాడుతూ మన్మోహన్ సింగ్, వాజ్ పేయ్ ప్రభుత్వాలు కూడా ప్రయత్నాలను కార్మికవర్గం పోరాడి తిప్పికొట్టిందన్నారు. మరో పోరాటం కార్మికవర్గాన్నికి తప్పదని




పిలుపునిచ్చారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ మాట్లాడుతూ 300మంది లోపు కార్మికులు పనిచేసే పరిశ్రమల్లో యాజమాన్యంకు లేబర్ కోడ్స్ చట్టాలు వారికి ఇష్టానుసారంగా వ్యవహరించే విధానాలు లేబర్ కోడ్స్ లో రూపొందించారని విమర్శించారు. పలు చట్టాలు, హక్కులు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా లేబర్ కోడ్స్ ఉన్నాయని దుయ్యబట్టారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షులు కె. పోలారి, యుటియుసి రాష్ట్ర అధ్యక్షులు జూపల్లి జానకీరాములు, ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. రామకృష్ణా, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు పాల్గొని ప్రసంగించారు. ఎఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు, సి ఐటియు నగర ఉపాధ్యక్షులు దుర్గారావు నిరసన సభకు అధ్యక్షవర్గంగా వ్యవహారించారు. పెద్ద ఎత్తున వివిధ యూనియన్ ల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు. లేబర్ కోడ్స్ జిఓని రద్దు చేసే వరకు పోరాటం కొనసాగించుతామని నినదించారు

# విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన రోటరీ యువజన ఉత్సవం

- 350 మందికి పైగా విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల మెమోంటోల ప్రదానం
- క్రీడలు, విద్యతో పాటు ఆధ్యాత్మికత అవసరం: వక్తలు

మాచర్ల, నవంబర్ 22 లక్ష్యం న్యూస్:

రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల ఆధ్వర్యంలో నరిశెట్టి కళ్యాణ మండపంలో నిర్వహించిన రోటరీ యువజన ఉత్సవం ఘనంగా జరిగింది. ఈ ఉత్సవంలో భాగంగా వివిధ అంశాలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన మాచర్ల నియోజకవర్గంలోని పలు పాఠశాలలకు చెందిన 350 మందికి పైగా విద్యార్థిని విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమోటోలు, సర్టిఫికెట్లు, మెడల్స్ అందించారు.

**అనుబంధం దృఢమైనది:**

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక కెసిపి యూనిట్ హెడ్ వి. వెంకటరమణ మాట్లాడుతూ... రోటరీ క్లబ్ తో తమకు ఎన్నో సంవత్సరాల దృఢమైన అనుబంధం ఉందని తెలిపారు. రోటరీ నిర్వహించే అన్ని కార్యక్రమాలలో తాము భాగస్వామ్యం కావడం చాలా గర్వంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

**క్రీడలు, నిర్మాణాత్మక అంశాలు ముఖ్యం:**

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జిల్లా 3150 అవార్డు కమిటీ చైర్మన్ పంగులూరి విష్ణు బాబు మాట్లాడుతూ... విద్యార్థులు గెలుపొందిన ఆనందంతో పాటు, జీవితానికి ఉపయోగపడే నిర్మాణాత్మక మౌలిక విషయాలను అలవర్చుకోవాలని సూచించారు. శారీరక రుగ్మతలను కాపాడుకోవడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.

**సమయపాలన, స్నేహ స్వభావం:**




మాచర్ల మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ళ వేణుబాబు మాట్లాడుతూ... క్రీడాంశాలపై పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో స్నేహ స్వభావము, సమయపాలన వంటి అనేక విషయాలపై అవగాహన ఏర్పడుతుందని, ఇవి జీవిత ఉన్నతికి ఎంతో ఉపయోగపడతాయని తెలియజేశారు.

**ఆత్మ నిర్భరతకు ఆధ్యాత్మికత:**

సురేష్ మెడికల్స్ కాళంగి నాగేశ్వరరావు మాట్లాడుతూ... విద్యా, క్రీడలతో బాటుగా ఆధ్యాత్మిక అంశాలపై కూడా మక్కువ చూపితే జీవితానికి కావలసిన ఆత్మ నిర్భరత, పరిపూర్ణమైన జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులపై ఉన్నదని పేర్కొన్నారు.

**అభినందనలు:**

వివిధ మండలాల విద్యార్థులను ఒకే తాటిపై తెచ్చి, పోటీలను నిర్వహించడానికి కృషి చేసిన కన్వీనర్ ఇక్కుర్తి శంకర్ , రోటరీ క్లబ్ సభ్యులకు డాక్టర్ కల్పనా మురాహరిరావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన నృత్యం ఆహుతులను ఎంతో ఆహ్లాదపరిచింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు తుమ్మల సత్యప్రసాద్, ఆలేటి కోటేశ్వరరావు, ట్రెజరర్ యనమదల వెంకట్రామయ్య, న్యూ జనరేషన్ డైరెక్టర్ అన్నపురెడ్డి నాగార్జున రెడ్డి, రోటరీ సభ్యులు, రోటరీ ఆన్స్, వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. తిర్లి క శ్రీనివాసరావు, ఇ.వో సాంబయ్య గారు కార్యక్రమ నిర్వహణ గావించారు.

# ఏపీలో స్థానిక సమరానికి సన్నాహాలు?



అమరావతి:నవంబర్ 22 999

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం నెలకొంది. ఈ నెలలో లేదా వచ్చే నెలలో ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. మరోవైపు ఏపీలోనూ స్థానిక సంస్థల ఎన్నికలకు నగరా మోగించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమ వుతున్నట్లు తెలుస్తుందిస్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం నుంచి సంకేతాలు వెలువడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అందుకు ఏర్పాట్లు చేస్తోంది. 175 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి రాష్ట్ర ఎన్నికల సంఘం తీసుకుంది. వీటి నుంచి మున్సిపల్, పంచా యతీల వారీగా ఓటర్ల జాబితాలు సిద్ధం చేయనున్నారు. ఇందుకోసం మున్సిపల్, పంచాయతీల్లో మాస్టర్ ట్రైనీలకు శిక్షణ ఇచ్చారు. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేసిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలన్న యోచనతో ఎన్నికల సంఘం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ నీలం సాహినిని పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి నారాయణ శుక్రవారం కలవడం ప్రాధాన్యం సంచరించుకుంది, వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏపీలో 2021 ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో స్థానిక సం స్థల ఎన్నికలు జరిగాయి. దీంతో గ్రామ పంచాయతీల పదవీకాలం వచ్చే ఏడాది ఏప్రిల్ 2వ తేదీతో ముగియనుంది. మున్సిపల్ ఎన్నికల గడువు వచ్చే ఏడాది మార్చి 17వ తేదీతో ముగియనుంది. ఇక ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల గడువు సెప్టెంబర్ 3, 4 తేదీల్లో ముగియ నుంది. పంచాయతీల విలీనానికి సంబంధించిన క్లియరెన్స్ ఈ నెలాఖరుకు వచ్చే అవకాశం ఉంది.రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేష న్లు ఖరారు చేసిన తర్వాత నోటిఫికేషన్ ఇచ్చే ఆలోచనలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఉంది. ప్రస్తుతం ఎన్నికల నిర్వహణకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద 1.20వేల బ్యాలెట్ బాక్స్ లు ఉన్నాయి. అదనంగా మరో లక్ష బ్యాలెట్ బాక్సులు ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించే ఆలోచన లో ఎస్ఈసీ ఉంది. అదేవిధంగా ఎన్నికల నిర్వహణకోసం పంచా యతీరాజ్, మున్సిపల్ శాఖ నుండి అదనపు సిబ్బందిని ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వా న్ని కోరనుంది. ఇదిలాఉం టే.. రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధత లేకుండా ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ లేఖలపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ఇంకా సమాధానం రాలేదు. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదనల ప్రకారం.. డిసెంబర్ నెలలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపించడం లేదు. రిజర్వేషన్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికి నెలన్నర సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.పంచాయతీమున్సిపల్ ప్రస్తుత పాలకవర్గాల పదవీకాలం ముగిశాకే ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయి. ఫిబ్రవరి నెలాఖరుకు రిజర్వేషన్ల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేస్తే.. వచ్చే ఏడాది మార్చిలో ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వనుంది. ఏప్రిల్ మొదటి వారంలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి.

# జాగృతి మహిళా మండలి దాతృత్వం



**మాచర్ల ఇంచార్జ్ : నవంబర్ 22 ( లక్ష్యం న్యూస్)**

పట్టణంలోని కస్తూరిబా స్కూల్ నందు ఉన్నటువంటి వాటర్ ప్లాంట్ మరమ్మతులు కోసం జాగ్రతి మహిళా మండలి సభ్యులు శుక్రవారం 15,000 రూపాయలను ఇచ్చారు. గత రెండు నెలలుగా వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు గురైందని రోటరీ క్లబ్ వారిని సంప్రదించగా వారు సదరు విషయాన్ని జాగ్రతి మహిళా మండలికి తెలియపరిచారు. స్పందించిన సభ్యులు 15 వేల రూపాయల నగదును కస్తూరిబా స్కూల్ యాజమాన్యం కు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనురాధ,కల్పనా దేవి,కనకశ్రీ,తుమ్మల రాధ,అన్నపురెడ్డి లక్ష్మి, కోనేరు కరుణ, నిమ్మగడ్డ సురేఖ, ఝాన్సీ టీచర్,శివ, కృష్ణ కుమారి,జయ, యరమల కృష్ణవేణి లు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ పోరాటయోధుడు
## నేతాజీ మూలాయం సింగ్ యాదవ్



**బాపట్ల, రూరల్ నవంబర్ 22( లక్ష్యం న్యూస్):**

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి, సమాజవాది పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నేతాజీ మూలాయం సింగ్ యాదవ్ జయంతి వేడుకలు శనివారం బాపట్లలో ఘనంగా నిర్వహించారు. సమాజవాది పార్టీ ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షుడు మేధ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది అన్నారు. విలియం బూత్ కళాశాల ప్రిన్సిపాల్, బహుజన మేధావి దాసరి శ్యామ్ లివింగ్ స్టన్ కేకు కట్ చేసి, ఆహుతులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేతాజీ మూలాయం సింగ్ యాదవ్ దేశంలో సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజానాయకుడని పేర్కొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి పదవి తృటిలో చేజారుటకు ఆయన సమర్థతే ప్రతిబంధక మైనదనె చారిత్రక వాస్తవాన్ని బహుజనులు గుర్తు చేసుకోవాలని తెలిపారు.సామాజిక న్యాయం ఆధారంగా రాజ్యాధికారాన్ని సాధించుటకు ములాయం సింగ్ యాదవ్ ఆలోచనలను మార్గదర్శకంగా చేసుకొని ఉద్యమాన్ని కొనసాగిస్తామని ఆయన నొక్కి చెప్పారు.సిపిఐ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండ మాట్లాడుతూ ములాయం సింగ్ యాదవ్ బహుజనులకు చేసిన సేవలను కొనియాడారు అని చెప్పారు. కార్యక్రమంలో సమాజవాది పార్టీ నాయకులు, బహుజన మేధావులు, మూలాయం సింగ్ అభిమానులు గొర్ల ఏడుకొండలు, ఛాయల శ్రీనివాసరావు, కాంద్రు శరత్ కుమార్, కోమ్మన బోయిన ఫణీంద్ర, దర్శి భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు లేని చిన్నారులకు

## ఆధార్ కార్డ్స్ తీయించు సున్నా మెట్టు గోవిందరెడ్డి

**మాచర్ల ఇంచార్జ్ : 22 నవంబర్ (లక్ష్యం న్యూస్)**
స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాచర్ల స్వామి వివేకానంద సేవాశ్రమంలో 22. 11. 2025 శనివారం ఆధార్ కార్డు లేని చిన్నారులకు ఆధార్ కార్డ్స్ తీయించుచున్నట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు స్వామి వివేకానంద సేవాశ్రమం పక్కన అనేకమంది చిన్నపిల్లలకు ముఖ్యంగా ఆశ్రమం పక్కనున్నటువంటి చెంచు పిల్లలకు ఆధార్ కార్డు లేనందువల్ల స్కూల్ కి వెళ్లడానికి ఇబ్బందికరంగా ఉన్న విషయం తెలుసుకున్న గోవిందరెడ్డి స్థానిక తాసిల్దార్ గారు మరియు కమిషన్ గారి యొక్క సహకారంతో వారందరి బయోడేటా సేకరించి వారందరికీ డేట్ అఫ్ బర్త్ చేసి తర్వాత వివేకానంద సేవాశ్రమంలోనే ఆధార్ కార్డు తీయించినట్లు గోవింద రెడ్డి తెలిపారు. గత సంవత్సరం నుండి ఆర్డీవో గారి యొక్క సలహాలతో ముఖ్యంగా స్థానిక తాసిల్దార్ కిరణ్ కుమార్ గారు కమిషనర్ గారి సహకారంతో ఈ కార్యక్రమం ఈరోజు స్వామి వివేకానంద సేవాశ్రమంలో ప్రారంభమైనట్లు గోవిందరెడ్డి తెలిపారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల చాలా మంది చిన్నారులు స్కూల్లో జాయిన్ చేసుకోక వీధులలో తిరుగుతూ అసాంఘిక కార్యక్రమాలు క్రమాలకు పాల్పడుతున్న విషయం గమనించిన గోవిందరెడ్డి సంవత్సరం నుండి ఈ విషయం మీద అధికారులతో మాట్లాడి చివరకు ఈ కార్యక్రమాన్ని సక్సెస్ చేశారు. రెండు రోజులపాటు ఈ యొక్క కార్యక్రమం వివేకానంద సేవాశ్రమం లోనే ఉంటుందని ఆశ్రమం ప్రక్కన చిన్నారులు కానీ ఇంక ఎవరైనా



కులం,మాతా, భాషా, బేధం లేకుండా వయస్సు భేదం లేకుండా ఎవరైనా సరే స్వచ్ఛందంగా వచ్చి ఆధార్ కార్డు తీయించుకోగలరని గోవిందరెడ్డి తెలిపారు.

# అన్యాయంపై పోరాటమే పల్నాటి యుద్ధం

**- అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..!**
**- ఫ్యాక్షన్ జిల్లా కాదు.. సాంస్కృతిక ఖిల్లా..!**
**- మీడియా సమావేశంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి,కొమ్మాలపాటి**

**కారంపూడి : నవంబర్ 22( లక్ష్యం న్యూస్ )**
11 శతాబ్ధంలోనే ఆనాటి అన్యాయాలపై పోరాటం చేసి, యుద్దానికి దారి తీసిన ఘన కీర్తి మన పల్నాడుదని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పునర్ఘాటించారు. శనివారం కారంపూడి వీరుల మహోత్సవాలను పురస్కరించుకుని నాలుగొవ రోజు శనివారం కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్న ఆయన స్థానిక ఆర్ అండ్ బీ అతిధి గృహంలో మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. శతాబ్దాల చరిత్ర పలనాటిదని, అసాంతం సమానత్వాన్ని చాటుతుందన్నారు. నాడు వైసీపీ ప్రభుత్వంలో ఘర్షణ వాతావరణం నుంచి నేడు ఘనంగా అభివృద్ధి వైపు జిల్లా పయనిస్తోందని చెప్పారు. పర్యావరణ అనుమతులు రాగానే వరికిపూడిశెల పనులు ప్రారంభమవుతాయని.., రేపోమాపో అన్నీ అనుమతులు వస్తాయని వెల్లడించారు. జల్ మిషన్ నిధులతో రూ. 1200 కోట్లతో నిర్మించే వాటర్ గ్రిడ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా పనులకు శంకుస్థాపన జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రహదారుల అనుసంధానం, నూతన పరిశ్రమల స్థాపనతో జిల్లా శరవేగంగా ప్రగతిని సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



**అసాంఘీక శక్తులే అభివృద్ధికి అవరోధాలు..!**
వైసిపి అసాంఘిక శక్తులే పల్నాడు జిల్లా అభివృద్ధికి అవరోధాలుగా మారారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో అలజడులు సృష్టించి.., ప్రజలను భయభ్రాంతులు గురి చేసే విధంగా జగన్ రెడ్డి పావులు కదుపుతున్నాయని వాపోయ్యారు. ప్రాచీన సంస్కృతిని తెలిపే వీరోత్సవాలు ఘనంగా జరిపించిన ఎమ్మెల్యే బ్రహ్మానంద రెడ్డికి ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలిపారు. రాయలసీమ ఫ్యాక్షన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు కంట్రోల్ చేస్తుంటే.., మాచర్లలో బ్రహ్మారెడ్డి ఫ్యాక్షన్ రాజకీయాలను సమిసిపోయేలా కృషి చేస్తున్నారని చెప్పారు.

**ఫ్యాక్షన్ జిల్లా కాదు..సాంస్కృతిక ఖిల్లా - ఎమ్మెల్యే జూలకంటి**
పల్నాడు జిల్లా అంటే ప్యాక్షన్ జిల్లా కాదని సాంస్కృతిక జిల్లా అని ఎమ్మెల్యే జూలకంటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పల్నాడు ప్రాచీన వైభవం పునర్నిర్మాణానికి అడుగులు పడుతున్నాయని వివరించారు. వీర్ల దేవాలయం, మాచర్ల చెన్నకేశవ స్వామి ఆలయం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని వెల్లడించారు. నియోజకవర్గం జల్ జీవన్ మిషన్, వరికపూడిశెలకు అనుమతులు, నిధులు, సాగర్ పర్యాటక అభివృద్ధికి, అమృత స్కీం కింద నిధులు కేటాయింపులో కృషిచేసిన ఎంపీ లావుకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయిని విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

**పెదకాకాని, నవంబర్ 22. లక్ష్యం న్యూస్:**
పెదకాకాని గ్రామంలోని జాన్ హాస్పర్ కాలనీ రోడ్‌లో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పెదకాకాని పోలీసులు అరెస్ట్ చేశారు.
పోలీసుల సమాచారం మేరకు ఇంటూరి కిరణ్ (35), షేక్ సునీర్ బాష (30) అనే ఇద్దరు పెదకాకాని, వెనిగండ్ల గ్రామాలకు చెందిన వ్యక్తులు ఏలూరు నుండి 2 కిలోల గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్స్‌గా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్న సమయంలో అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. సంఘటనా స్థలంలో ఉన్న కాలేజీ బ్యాగ్ నుండి మొత్తం 2 కేజీలకు 1.8 కిలోల నికర గంజాయి స్వాధీనం చేసుకున్నామని అన్నారు
అరెస్ట్ అయిన ఇద్దరు నిందితులపై ముందుగా కూడా దొంగతనం, గంజాయి కేసులు ఉన్నట్లు సీఐ నారాయణస్వామి తెలిపారు. వీరిపై పెదకాకాని పోలీసు వారు కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినారు.



# మరుపురాని నేత డాక్టర్ ఎంఎస్ఎస్...



**మంగళగిరి నవంబర్ 22 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
మంగళగిరి ఎంఎంకె స్టేడియం ఆవరణలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, స్టేడియం ఇంచార్జ్ కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం మాజీ మంత్రి స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు 24వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ చిత్రపటానికి డాక్టర్ ఎంఎస్ఎస్ అభిమాని జంజనం సాంబశివరావు జ్యోతి ప్రజ్వలన చేయగా, స్టేడియం ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ ఎంఎస్ఎస్ ముఖ్య అనుచరుడు, రాష్ట్ర మైనారిటీస్ కార్పొరేషన్ డైరెక్టర్ ఎండీ ఇబ్రహీం, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావులను సత్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. స్వర్గీయ డాక్టర్ ఎంఎస్ఎస్ ఎమ్మెల్యేగా, ఉడా చైర్మన్, రాష్ట్ర మంత్రిగా నియోజకవర్గ అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన లేకపోయిన, ఆయన ఆశయ సాధన కోసం, ఆయన నడిపించిన బాటలో ముందుకు వెళ్లాలన్నారు. వైద్య వృత్తిని వ్యాపారంగా కాకుండా సాటి మనిషికి సాయం చేసే విధంగా వృత్తిని కొనసాగించిన మరపురాని మహా మనిషి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో స్టేడియం ప్రతినిధులు రావూరి రమేష్ బాబు, గాజుల శ్రీనివాసరావు, మాచర్ల శ్రీనివాసరావు, సైదా నాయక్, టీడీపీ నాయకులు షేక్ ఇంతియాజ్, చీకుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ మోడల్ పేపర్స్ నువిద్యార్థులు సద్వినియోగం చేసుకొని అగ్రశ్రేణిలో నిలవండి

.గుంటూరు నవంబర్ 22 (లక్ష్యం న్యూస్) . .
.ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సదుపాయాలను పదవ తరగతి విద్యార్థులంతా సద్వినియోగం చేసుకొని ఉత్తమ శ్రేణిలో నిలవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ,ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పిలుపునిచ్చారు. శనివారం చైత్రలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన పదవ తరగతి మోడల్స్ పేపర్స్ పంపిణీ పథకంలో వారు పాల్గొన్నారు. పర్వేజ్ చిట్టి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కమిషనర్, ఎమ్మెల్యే తో పాటు నగర డిప్యూటీ మేయర్ సజల ఎంఈఓ కుర్గోస్ ,నగర టిడిపి అధ్యక్షులు డేగల ప్రభాకర్ తదితరులు హాజరయ్యారు. 10వ తరగతి మోడల్స్ పేపర్స్ ను ఉచితంగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ పులి శ్రీనివాసులు ,ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు .ప్రభుత్వం విద్యార్థుల కోసం నూతన భవనాలను ,ఉచిత భోజన, అల్పాహార వసతిని కల్పించిందన్నారు. అలాగే ఉచిత పాఠ్య పుస్తకాలను, బోధన సామాగ్రిని అందిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని పేద విద్యార్థులంతా పదవ తరగతిలో ,ఆ పైన రాణించి, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అందుకు అవసరమైన చేయూతను ప్రభుత్వం, నగరపాలక సంస్థ అందిస్తుందని కమిషనర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే నసీర్, డిప్యూటీ మేయర్ సజలా కార్పొరేటర్ పర్వేజ్ చిట్టిప్రకటించారు.




# పౌరుషాలకు వీర

# తిలకందిద్దిన కోడిపోరు



**- రక్తికట్టిన చిట్టిమల్లు, సివంగి పోరాటం..!**
**- నాలుగొవ రోజు ఉత్సవాల్లో ఎంపీ లావు, జూలకంటి, కొమ్మాలపాటి**
**మాచర్ల ఇంచార్జ్ /కారంపూడి : నవంబర్ 22 (లక్ష్యం న్యూస్)**

పల్నాటి పౌరుషాలకు కోడిపోరు వీర తిలకందిద్దిన వేళా.. చిట్టిమల్లు, సివండి డేగ లు పోరు సలిపాయి. శనివారం వీరుల మహోత్సవం నాలుగొవ రోజును పురస్కరించుకుని కోడిపోరు ఘట్టంలో ముఖ్య అతిథిలుగా నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ లు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఉత్సవాలకు విచ్చేసిన ముఖ్య అతిథులకు స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సాదరంగా ఆహ్వానం పలికారు. టీడీపీ యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి సారథ్యంలో కూటమి పార్టీ శ్రేణులు గజమాలతో స్వాగతం పలికి.., భారీ ద్విచక్రవాహనాలతో ర్యాలీ తీశారు. జయజయ ధ్వానాలు, డీజే మోతలు నడుమ పురవీధుల్లో సాగిన ర్యాలీ వీరుల దేవాలయం వరకు సాగింది. అనంతరం ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథులను ఆలయంలోకి తొడ్కొనిపోయి కొణతాలను చూపి.., అలనాటి యుద్ధ ఘట్టాలను వివరించారు. ఆ తరువాత ఆలయం వెలుపల భాగంలో ఏర్పాటు చేసిన కోడిపోరు ఉత్సవంలో పాల్గొన్నారు. బరిలో మాచర్ల రాజ్యం తరుపున పల్నాటి బ్రహ్మనాయుడు వేషధారణలో పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ,ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి, కొమ్మాలపాటిలు చిట్టిమల్లు కోడితో పోరుకు సిద్ధపడగా.., గురజాల రాజ్యం తరుపున నాగమ్మ వేషధారిణిగా ఆచారవంతునితో కలిసి సినీ నిర్మాత బండ్ల గణేష్, డాక్టర్ ఉన్నం మల్లికార్జునరావు, యాగంటి మల్లికార్జునరావు లు సివంగి డేగతో పోరుకు దిగారు. వీర విద్యావస్తులు వీర గాథలు ఆలపిస్తుండగా.., సాంప్రదాయ కోడిపోరు ఆద్యంతం అలనాటి ప్రాచీన వైభవం స్ఫురించింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధి కి

# ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**- ఇచ్చిన మాటను నెరవేర్చిన ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి**



**విజయపురిసౌత్ : 22 నవంబర్ ( లక్ష్యం న్యూస్)**
మాచర్ల మండలం చింతల తండాలోని జమ్మిగడ్డ తండా వద్ద వేంచేసి యున్న మహాలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధి కి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి 2 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట ప్రకారం ఆలయ అభివృద్ధి కి 2 లక్షలు ఆర్థిక సహాయం చేయడంతో ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 24 నుంచి 26 వరకు మహాలక్ష్మమ్మ అమ్మవారి పండుగ ను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు.ఈ వేడుకకు ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి హాజరుకానున్నారు.

## నాదెండ్ల ఎంపీడీవో స్వరూప రాణి బదిలీ.



**నాదెండ్ల నవంబర్ 22 లక్ష్యం న్యూస్**
నాదెండ్ల ఎంపీడీవో గా డిప్టేషన్ పై కొనసాగుతున్న ఎస్. స్వరూపరాణి రెంటచింతల మండలం ఎంపీడీవోగా యధాతధంగా బదిలీ అయ్యారు.ఈ మేరకు జిల్లా పరిషత్ సీఈవో జ్యోతిబాస్ ఉత్తర్వులు జారీ చేశారు.గత నెలలో ఎంపీడీవోగా పదోన్నతి పొందిన స్వరూప రాణి ని రెంటచింతల ఎంపీడీవోగా పదోన్నతిపై బదిలీ చేశారు.రెంటచింతల మండలంలో ఈవోపీఆర్డీగా పనిచేస్తున్న సిహెచ్. శ్రీనివాసరావు కి ఎంపీడీవో గా పదోన్నతి కల్పించి నాదెండ్ల ఎంపీడీవో గా బదిలీ చేశారు.స్వరూప రాణి డిప్యూటేషన్ పై నాదెండ్ల ఎంపీడీవో గా శ్రీనివాసరావు డిప్యూటేషన్ పై రెంటచింతల ఎంపీడీవో గా కొనసాగుతున్నారు.శుక్రవారం ఈ ఇరువురి డిప్యూటేషన్ ను రద్దుచేసి జిల్లా పరిషత్ సీఈవో యధాతధంగా గతంలో కేటాయించిన మండలాల్లో బాధ్యతలు చేపట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం స్వరూప రాణి రెంటచింతల ఎంపీడీవో గా, సిహెచ్. శ్రీనివాసరావు నాదెండ్ల ఎంపీడీవోగా విధుల్లో చేరారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO

